# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.25.07-2018.**

## ఇళ్ళు ఇప్పిస్థామని చెప్పి మోసం చేసిన కేసులో నిందితులకు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.480/2015 సెక్షన్ 420 ఐ.పి.సి.** కేసులో నిందితులైన 1) కృష్ణా జిల్లా, గుడివాడకు చెందిన మహామద్ జాక్రయ్య అలియాస్ జిలాని(55), 2) విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన గంటాడి శ్రీనివాస్(33)లకు ది.27.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.5,000 జరిమాన మరియు సంవత్సరం జైలు శిక్ష విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న ఇద్దరు నిందితులు విజయవాడ, కుమ్మరిపాలెంకు చెందిన పామి జానికి అను ఆమెను వీరు ఎన్నాళ్ళు అద్దె ఇంట్లో ఉంటారు జక్కంపూడిలో క్రొత్తగా కడుతున్న ఇళ్ళలో మీకు ఇల్లు ఇప్పిస్తాను అని రూ.1,10,000 ఇస్తే చాలు రిజిస్ట్రేషన్ సమయంలో మరో రూ.40,000 వేలు ఇస్తే సరిపోతుంది అని నమ్మ బలికి ఫిర్యాది దగ్గర నుండి ది.30.08.2014వ తేది ఫిర్యాది ఇంటికి వెళ్ళి రూ.1,10,000 వసూలు చేసి ఒక కాగితమున ఫిర్యాది పేరు రాసిన రశీదు ఇవ్వడం జరిగింది. పై నిందితులను ఇల్లు గురించి అడుగగా సరైన సమాదానం చెప్పకుండా తప్పించుకుని తరుగుతుండగా ఫిర్యాది మున్సిఫల్ కార్పోరేషన్‌లో విచారించగా సదరు దొంగ రశీదు అని తెలడం జరిగింది. ఈ క్రమంలో పామి జానికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ టి.వి.నరేష్ కుమర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) కృష్ణా జిల్లా, గుడివాడకు చెందిన మహామద్ జాక్రయ్య అలియాస్ జిలాని(55), 2) విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన గంటాడి శ్రీనివాస్(33)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.25.07.2018న నిందితులకు ఒక్కొక్కరికి రూ.5,000 జరిమాన మరియు సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.